ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 142 | పేజీలు: 5 | వెల: రూ.3/- | బుధవారం 3 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్



### కవిత తీరు పార్టీకి నష్టం కలిగిస్తోందని ప్రకటన

### హరీష్, సంతోష్‌లపై అవినీతి ఆరోపణలతో కేసీఆర్ సీరియస్

### అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)

భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి. రవీందర్‌రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్‌కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

మండలి సభ్యత్వంపై ప్రకటన : రేపు మధ్యాహ్నం 12 గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించనున్నారు. శాసనమండలి సభ్యత్వాన్ని వదులుకునే యోచనలో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. మండలి ..మిగతా 2లో



### భారత ఆర్థిక వ్యవస్థ

# పనితీరు భేష్

### ప్రధాని మోదీ

### ఢిల్లీలో యశోభూమిలో సెమీకాన్ సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)

భారత్‌లో తయారయ్యే చిన్న చిప్‌లను ప్రపంచ వ్యాప్తంగా భారీ మార్పును తీసుకొచ్చే రోజులు అతి త్వరలోనే రానున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సెమి కండక్టర్ రంగాన్ని ఆలస్యంగా ప్రారభించిన ..మిగతా 2లో

## కవితది కుటుంబ సమస్య

### ఆస్తుల పంపకంలో తగాదాలు

### పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)

భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు ..మిగతా 2లో

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

### 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి

### సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ

### అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, ..మిగతా 2లో



## ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దు

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా ..మిగతా 2లో






### తెలుగు ప్రజల సంక్షేమ చరిత్రలో

# చెరగని సంతకం వైయస్

### వైఎస్ స్మారక అవార్డు కార్యక్రమంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన వైఎస్ రాజశేఖర రెడ్డి స్మారక అవార్డు - 2025 ను ప్రధానం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం అవార్డులు ప్రధానం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రేవంత్ గుర్తు చేశారు. తెలుగు ప్రజల సంక్షేమ చరిత్రలో ఆయన సంతకం శాశ్వతమని కొనియాడారు. ప్రజల గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నారని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. వైఎస్ రాజశేఖర రెడ్డి స్మారక అవార్డు అందుకున్న వారు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు

### ఆందోళన వాయిదా వేసుకున్న ఉద్యోగులు



హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)

సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ- హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు- చేస్తామని మంత్రివర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ- అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు- ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

# బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్

మొదటి పేజీ తరువాయి...





సభ్యత్వంపై కవిత రేపు నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కవిత పనుల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. కన్నబిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని పేర్కొన్నారు.

కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటు : పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయమని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కన్నబిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారని, ప్రాంతీయపార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటని ఆరోపించారు.

హరీశ్‌రావు, సంతోష్‌కుమార్‌లపై కవిత ఆరోపణలు : కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఎవరి వల్ల, ఎందుకోసం మాజీ సీఎం కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందో గుర్తించాలని ఆమె సూచించారు. కాళేశ్వరం విషయంలో ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అంటూ ఆమె ప్రశ్నించారు.

అలాగే మాజీ ఎంపీ సంతోష్ కుమార్, హరీశ్‌రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పని చేశారని ఆమె మండిపడ్డారు. హరీశ్‌రావు, సంతోష్ తనపై ఎన్నోసార్లు కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉండి అంతా నడిపిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏమిటీ? లేకపోతే ఏంటీ? కేసీఆర్ దాకా వచ్చాక పార్టీ ఉంటే ఏంటి? పోతే ఏంటీ? అని ఆమె ప్రశ్నించారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిన విషయం అని అన్నారు. తన లేఖ బయటకు వచ్చినా తాను ఎవరి పేర్లు బయటపెట్టలేదని స్పష్టంగా చెప్పారు.

తెలంగాణ జాగృతికి అంకురార్పణ : తెలంగాణ కళలు, సంస్కృతిపై జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడం, స్వాభిమానాన్ని చాటడమే లక్ష్యంగా తెలంగాణ జాగృతి సంస్థను 2006లో కవిత ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమం నుంచి ప్రేరణ పొంది ఈ సంస్థను నెలకొల్పారు. దశాబ్దంపాటు తెలంగాణతోపాటు, ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉమ్మడిరాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసేందుకు కృషి చేశారు.

కోటిలింగాల గుడి పరిరక్షణలో : కవిత ఒకప్పుడు శాతవాహనుల రాజధానిగా వెలుగొందిన కోటిలింగాలతోపాటు అక్కడి ఆలయ పరిరక్షణకు పాటుపడ్డారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణంతో కోటిలింగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం తలెత్తడంతో కోటి లింగాలను రక్షించేందుకు ఉద్యమాన్ని నిర్వహించారు. దీంతో గోదావరి నదికి అడ్డుగా ప్రభుత్వం ప్రొటెక్షన్వాల న్ను నిర్మించింది.

స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ : కవిత భారత్ సౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కమిషనర్గా 2015లో తొలిసారి ఎన్నికయ్యారు. దేశంలోనే ఈ హోదా పొందిన అత్యంత పిన్న వయస్కురాలిగా, యావత్ భారత్లోనే రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. ఆ తర్వాత 2021 ఏప్రిల్ 2న రెండోసారి ప్రధాన కమిషనర్గా ఎన్నికయ్యారు.

మహిళా ఉద్యమ దివిటీ : చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్యమం మరుగనపడ్డ దశలో కల్వకుంట్ల కవిత మరోసారి ఊపిరులూదారు. ఢిల్లీ వేదికగా ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. 18 పార్టీలతో ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం, దేశంలోని వర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించడం, ఆ తర్వాత విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనలపరుల చేత పోస్టుకార్డులు రాయించడం, ఢిల్లీలో నిరాహారదీక్ష చేపట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వంలో కదిలిక తెచ్చారు.

నిజామాబాద్ నుంచి 2014లో అప్పటి టీఆర్ఎస్ ఎంపీగా గెలిచి, పార్లమెంటులో ఎస్టిమేట్స్ కమిటీ, వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ, కన్సల్టేటివ్ కమిటీల్లో సభ్యురాలిగా పని చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై ఓడిపోయారు. 2020 అక్టోబరులో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో పోటీ చేసి 672 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిచారు.



## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

మొదటి పేజీ తరువాయి...

వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

## కవితది కుటుంబ సమస్య

మొదటి పేజీ తరువాయి...

వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అభివర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.




## యూరియా కోసం క్యూ లైన్‌లో చెప్పులు పెట్టి వేచి చూసిన రైతులు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం) యూరియా కోసం క్యూ లైన్లలో చెప్పులు ఖరీఫ్ లో సాగు చేస్తున్న పంటలకు ఎరువులు వేసుకునేందుకు ఆశించిన స్థాయిలో యూరియా దొరకకపోవడంతో రెండు నెలలుగా రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. జోగులాంబ గద్వాల జిల్లాకు ఖరీఫ్ పంటలకు గాను 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని భావించి ఆ మేరకు ఇండెంట్ వచ్చినా సరిపడా నిల్వలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు పి ఎ.సి.ఎస్, ఆగ్రో సెంటర్ల చుట్టూ తిరుగుతూ యూరియా ఎప్పుడొస్తుందని అధికారులను అడిగే పరిస్థితులు దాపురించాయి. ప్రతిరోజు టోకెన్ల కోసం వస్తుండగా స్టాక్ లేదని చెబుతున్నడంతో రైతులు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో రైతులు నిరసన చేపట్టారు. టోకెన్ల కోసం ఏకంగా క్యూలైన్ లో గంటల తరబడి నిలుచుండే బదులు తమ చెప్పులను పెట్టి నిరసన తెలిపారు. జూన్ జూలై నెలలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో పంటల సాగుకు ఎరువుల అవసరం ఏర్పడలేదు.




### జూరాల, నెట్టెంపాడు కింద పెరిగిన సాగు విస్తీర్ణం

జూరాల, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగయ్యే వరి పంటల విస్తీర్ణం ఊపందుకొంది. ఇప్పటికే వరి నాట్లు పెట్టి నెలకు పైగా అవుతున్నా అందుకు ఉపయోగపడే యూరియా నిల్వలలో సరిపడా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి నాటిన అనంతరం మొదటి దశలో ఎరువు వేయడం ద్వారా మొక్క ఏపుగా పెరుగుతుందని రైతులు భావిస్తారు. ఈ క్రమంలోనే గద్వాల, ధరూర్ మండలాలలో యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.







## ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దు

మొదటి పేజీ తరువాయి...

సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

### తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు.

## భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు భేష్

మొదటి పేజీ తరువాయి...

భారత్‌ను, ఏ దేశం ఆపలేకపోతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. అందుకు అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాలే నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. దిల్లీలో సెమికాన్-ఇండియా సదస్సును ప్రారంభించిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. 'సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడం సంతోషకరం. భారత్ ఆవిష్కరణలు, యువ శక్తి కూడా సదస్సులో ఉంది. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగింది. పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదు. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి వస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ యాత్రలో దేశానికి కీలక భాగస్వాములున్నారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ గణనీయ వృద్ధి సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఉన్నా, భారత్ పురోభివృద్ధి సాధిస్తోంది. ఆర్థిక మందగమనంలోనూ భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది. అన్ని రంగాల్లోనూ భారత్ గణనీయ పురోభివృద్ధి సాధిస్తోంది. భారత్ త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది. మేం పెట్టుబడుదారులను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నాం. డిజైన్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, ట్రస్టెడ్ బై ది వరల్డ్ అనే పేరు త్వరలో ప్రపంచానికి వినిపిస్తుంది' అని ప్రధాని మోదీ అన్నారు.


### 'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'

ఇక భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించేదిశగా వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. సెమి కండక్టర్ రంగంలో ఒకమాట చెబుతారు. చమురు నల్ల బంగారమైతే చిప్ డిజిటల్ డైమండ్. గడిచిన శతాబ్దానికి చమురు రూపమిచ్చింది. చమురు నుంచి వచ్చే పెట్రోల్ ఆధారంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థ హెచ్చుతగ్గులకు గురయ్యేది. కానీ 21వ శతాబ్దం శక్తి చిన్నపాటి చిప్‌లో ఇమిడిపోయింది. చిప్ చిన్నదే అయినా అందులో ప్రపంచ ప్రగతికి భారీ వేగాన్ని అందించే శక్తి ఉంది. నేడు సెమి కండక్టర్ ప్రపంచ మార్కెట్ విలువ 600బిలియన్ డాలర్లకు చేరింది. రాబోయే కొన్నేళ్లలో ట్రిలియన్ డాలర్లను అధిగమించనుంది. భారత్ వేగంగా సెమికండక్టర్ రంగంలో ముందుకు సాగుతున్నతీరు చూస్తే ట్రిలియన్ డాలర్ల మార్కెట్ షేర్‌లో భారత్ వాటా ఎక్కువగా ఉండనుందనే నమ్మకం ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### ప్రధానికి తొలి మేకిన్ ఇండియా మైక్రో ప్రాసెసర్ చిప్

ఇక దిల్లీలో సెమీకాన్ ఇండియా సదస్సు-2025లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తొలి 'మేకిన్ ఇండియా మైక్రో ప్రాసెసర్ చిప్'లను ప్రధాని మోదీకి అందించారు. విక్రమ్ 32 బిట్ ప్రాసెసర్, టెస్ట్ చిప్స్‌ను ఇస్రో సెమీకండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వాహకనౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా చిప్ రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి దీనిని ప్రారంభించారని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీంతో కేవలం మూడున్నర సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, జితిన్ ప్రసాద, దిల్లీ సీఎం రేఖా గుప్తా పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద




గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం) ప్రపంచమే ఆశ్చర్యపోయేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, తెలంగాణ గొంతు తడిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను బద్నాం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గద్వాలలో కృష్ణవేణి చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్, అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నాయకులు బాసు హన్మంతునాయుడు, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరం మీద కుట్రలు చేస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుటీల రాజకీయాలు ప్రదర్శిస్తోందని, కేసీఆర్‌పై ఎన్ని కుట్రలు పన్నినా జనం మద్దతుతో తిప్పికొడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని వారి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డ్రా మాలు ఆడుతోందని విమర్శించారు. నిన్నటిదాకా సీబీఐని విమర్శించిన రేవంత్ నేడు కాళేశ్వరం కేసును అదే సీబీఐతో విచారణ చేయించాలని అసెంబ్లీలో తీర్మానించడాన్ని చూస్తే ఈ వ్యవహారం వెనుక ఓ కుట్ర దాగి ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మించారని, 2 టిఎంసీల కెపాసిటి గల ర్యాలంపాడు రిజర్వాయర్ ను 4 టీఎంసీలకు పెంచి...ఈ రోజు ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన విమర్శించారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో నిర్మించిన ప్రాజెక్టు లు నిర్లక్ష్యానికి గురి చేసిన అప్పటిపాలకులపై నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టే దమ్ముందా అని అయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమ లు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకపోవడం తో వారు ప్రశ్నిస్తున్నారని, దీంతో ఏం చేయాలో దిక్కుతోచక కాళేశ్వరం కేసును సీబీఐకి ఇవ్వాలని కొత్త డ్రామాకు తెరతీశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం మీద వేసింది బీసీ ఘోష్ కమిషన్ కాదని పీసీసీ కమిషన్ అని అన్నారు. యూరియా దొరక్క రైతులు, నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు, హక్కుల కోసం ఉద్యోగులు ఉద్యమిస్తున్న తరుణంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కమిషన్, దర్యాప్తు ముసుగులో డ్రామాలు చేస్తున్నదని వారు దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా రెండు పార్టీల వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని వారు స్పష్టంచేశారు. కుట్రలను చట్టపరంగా ఎదుర్కొంటామని, ప్రజాక్షేత్రంలో నిజాయతీని నిరూపించుకుంటామని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి, చక్రధర్‌రావు, మోనేష్, గంజిపేట్ రాజు, చక్రధర్ రెడ్డి, జాంపల్లి భరత్ సింహ్మారెడ్డి, వెంకటేష్ నాయుడు, ఎస్.రాము, ఆటో మక్బూల్, ముని, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు



జాతీయ లోక్ అదాలత్ జరగనున్న సందర్భంగా బార్ అసోసియేషన్, అడ్వొకేట్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్

## జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించుకోవాలి

### దీనికి న్యాయవాదుల సహకారం ముఖ్యం


### న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్

జనగామ, సెప్టెంబర్ 02 (ప్రభాత ఉదయం): జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ జాతీయ లోక్ దాలత్ సెప్టెంబర్ 13 న జరుగు సందర్భంగా జనగామ బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ తోమంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసు లు పరిష్కరించుకోవాలి .దీనికి న్యాయవాదుల సహకారం ముఖ్యమని అన్నారు .అలాగే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలో ఉన్న మీడియేషన్ సెంటర్ ఉపయోగించుకోవాలన్నారు. కోర్టు నుంచి పంపబడిన కేసులను మీ సహకారంతో మీడియేషన్ సెంటర్లో ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారము అయ్యేటట్లు మీ సహకారం అవసరమన్నారు. .ఉదాహరణకు ఈ మధ్యకాలంలో మధ్యవర్తిత్వ కేంద్రము లో పరిష్కరించబడిన కేసుల గురించి న్యాయవాదులకు తెలియజేసారు. ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోదగ్గ కేసులలో రాజీ పడ్డ తగ్గ చెక్ బౌన్స్ కేసులు ,క్రిమినల్ కేసు లు ,సివిల్ కేసులో వివాహ, మరియు కుటుంబ తగాదా కేసు లు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు , ఎలక్ట్రిసిటీ కేసు లు ,డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర రాజీ పడ తగ్గ కేసులను సత్వరమే ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్ తో పాటు సీనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ కుమారి జి. శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె. సందీప్ మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు..



## కేవలం 860 గ్రాముల బరువుతో జన్మించిన పసికందును రక్షించిన శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ వైద్య బృందం అరుదైన విజయం సాధించింది. కేవలం 28 వారాల గర్భధారణకే 860 గ్రాముల బరువుతో జన్మించిన పసికందును విజయవంతంగా చికిత్స చేసి, ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేసింది. %యూఎఎ% నిజాంపేట్‌లో ఎమర్జెన్సీ రూంలో పుట్టిన పసికందును, అత్యంత క్లిష్ట పరిస్థితిలోనే మొదటి రోజే %యూఎఎ% కొండాపూర్‌కి తరలించారు. ఆసుపత్రిలో చేరినప్పుడు పసికందుకు తీవ్రమైన ఇన్ఫెక్షన్, షాక్, శ్వాసకోశ వైఫల్యం వంటి సమస్యలు ఉ ండటంతో వెంటిలేటర్ సపోర్ట్ అవసరమైంది. పసికందును ఇన్క్యుబేటర్‌లో ఉంచి అత్యవసర వైద్య సంరక్షణ అందించారు. ఆధునిక యాంటీబయాటిక్స్, ఊపిరితిత్తుల కోసం సర్ఫాక్టంట్ థెరపీ, గుండె స్థిరీకరణ కోసం మందులు వాడటం ద్వారా పసికందు పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. మెకానికల్ వెంటిలేషన్ నుంచి మొదలుకొని, నాన్-ఇన్వేసివ్ వెంటిలేషన్ (%చీ×ఎ%), ఆపై హై-ఫ్లో నాజల్ కాన్యులా (%ఎఖీచీజ%), చివరికి సహజ శ్వాస (రూం ఎయిర్) వరకు దశలవారీగా తగ్గించారు. ఆసుపత్రి ఉన్నంత కాలంలో మూడు సార్లు పసికందుకు జాండిస్ వచ్చింది. కానీ సమయానికి ఇంటెన్సివ్ ఫోటోథెరపీ ఇవ్వడం ద్వారా పూర్తిగా కోలుకుంది. ముఖ్యంగా, బ్రాంకోపల్మనరీ డిస్‌ప్లాసియా, నెక్రోటైజింగ్ ఎంటెరోకోలైటిస్ , ఇంట్రా వెన్‌ట్రిక్యులర్ హీమరేజ్ వంటి పెద్ద సమస్యలు ఏవీ రాలేదు. 50 రోజులపాటు %చీ×జఖ% సంరక్షణ అనంతరం, పసికందు 1.57 కిలోల బరువుతో ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యింది. తల్లి కంగారూ మదర్ కేర్, పలడై ఫీడింగ్, ఇంటి సంరక్షణ పద్ధతులపై శిక్షణ పొందింది.ఈ పసికందు ఎస్ ఎస్ హెచ్ హెచ్ సిబ్బందిలో ఒకరికి మనవడు/మనవరాలు. ఆర్థికంగా భరించలేని కారణంగా, తక్కువ ఖర్చుతోనే ఆసుపత్రి నిర్వహణ మరియు వైద్య బృందం అండగా నిలిచాయి. పిల్లల వైద్యులు, నయోనటాలజీ టీమ్ కృషితో, ఆసుపత్రి మేనేజ్‌మెంట్ సహకారంతో పసికందు ప్రాణం దక్కింది. ఈ సందర్భంగా పిల్లల వైద్య బృందం ఇలా పేర్కొంది:"సమయానికి సరైన చికిత్స, నిపుణుల కృషి, కరుణతో కూడిన వైద్య సంరక్షణ ఉంటే అతి చిన్న పసికందులు కూడా ఆరోగ్యంగా బతికి బట్టకాగలరు. ఇది మా ఆసుపత్రి యొక్క హోలిస్టిక్ వైద్య విధానానికి నిదర్శనం."శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ, సమాజానికి అందుబాటులో ఉండేలా అధునాతన వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించడం, సిబ్బంది కుటుంబాలు సహా ప్రతి ఒక్కరికీ వైద్యానికి మించిన సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించింది.



డిజిటల్ లెర్నింగ్ బుక్‌ను ఆవిష్కరణ చేస్తున్నా జిల్లా కలెక్టర్

## సాంకేతిక అక్షరాస్యత అందించడానికి ఉపాధ్యాయులు సన్నదంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, సెప్టెంబర్ 02 (ప్రభాత ఉదయం): ఆధునిక జీవితంలో ప్రతి కోణాన్ని సాంకేతికత రూపొందిస్తున్నందున, డిజిటల్ సాధనాలను నావిగేట్ చేయడంలో, ఆన్‌లైన్ సమాచారాన్ని విమర్శనాత్మకంగా మూల్యాంకనం చేయడంలో, డిజిటల్ స్థలంలో బాధ్యతాయుతంగా పాల్గొనడంలో నైపుణ్యం చాలా కీలకమని, విద్యార్థులు పాఠశాల విద్యా అభ్యసన లో డిజిటల్ విద్య అవసరమని అందుకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండి డిజిటల్ విద్య బోధనపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. 6 నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం డిజిటల్ అక్షరస్యత బోధను ను ప్రారంభించిన నేపథ్యంలో. మ్యాథమెటిక్స్ ఫిజికల్ సైన్స్ టీచర్లకు సిజెఐటి ఇంజనీరింగ్ కాలేజీ లో డిజిటల్ కంటెంట్ మీద ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే డిజిటల్ టెక్నాలజీలను అర్థం చేసుకుని, వాటిని ఉపయోగించి సమాచారాన్ని కనుగొనడంతో పాటు విశ్లేషించడం, సృష్టించడం ఇతరులతో పంచుకోవడం వంటి పనులు చేయగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా అప్ డేట్ అవ్వాలని డిజిటల్ ప్లేటఫారం ల ద్వారా మెటీరియల్ ని జిల్లా స్థాయి లో తయారు చేసుకోని. మండల స్థాయిలో ఉపాధ్యాయులకు అందించాలన్నారు. చిన్నప్పటి నుండే విద్యలో డిజిటల్ అక్షరాస్యత చాలా ముఖ్యమైన అంశమని. విద్యలో డిజిటల్ అక్షరాస్యత, విద్యార్థులు ఆన్‌లైన్ కంటెంట్‌ను చదివేటప్పుడు, సంభాషించేటప్పుడు నిర్దిష్ట డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. డిజిటల్ కంటెంట్‌ను సృష్టించడానికి, సహకరించడానికి... పంచుకోవడానికి అలాగే బాధ్యతాయుతంగా అలా చేయడానికి.. ఉపాధ్యాయులు విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాల ప్రాముఖ్యతను తరగతి గదిలో డిజిటల్ అక్షరాస్యతను బోధించే ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలన్నారు.కేవలం బోధన ఒక్కటే కాకుండా. ప్రాక్టీకల్ గా పిల్లలకు అర్థమయ్యే విధంగా కూడా ఉండాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,నెట్ వర్కింగ్, కోడింగ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ బిహేవియర్ లాంటి వివిధ అంశాలపై రూపొందించిన 6 నుండి 9 తరగతి పుస్తకాలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సమన్వయకర్త %డ% ఏ ఎం ఓ శ్రీనివాస్, డి ఎస్ ఓ ఉపేందర్, డి ఆర్ పీలు శ్రీకాంత్, కృష్ణ వేణి, కృష్ణయ్య, మాధవరావు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నిరసన




కొత్తకోట, సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం) కెసిఆర్ పిలుపుమేరకు దేవరకద్ర నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం కమిషన్ కాంగ్రెస్ కుట్రలకు నిరసనగా మంగళవారం కొత్తకోట తెలంగాణ చౌరస్తాలో దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులతో నిరసన వ్యక్తం చేశారు.



జిల్లా మెడికల్ హాస్పటల్ సీటీ స్కాన్ ను రిబ్బన్ కట్ చేస్తున్నా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా

## నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### సీజనల్ వ్యాధులు పైన అప్రమత్తంగా ఉండాలి

### పలు అంశాల పైన వైద్య అధికారులతో మంత్రి సమీక్ష.

### వసతుల కల్పన కి కృషి

### రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

జనగామ, సెప్టెంబర్ 02( ప్రభాత ఉదయం): నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సీటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి లో అన్ని విభాగాలను పరిశీలించారు . ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, జనగామ జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారులతో ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులతో పాటు నిర్వహణ లపై చర్చించారు. పిఎచ్ సి ల , సిఎచ్ సి , సిఎంఎస్ ల పనితీరుపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు .మెడికల్ కాలేజ్ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న హాస్టల్ ల నిర్మాణ పనులపై, సీజనల్ వ్యాధుల కట్టడి పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేయాలనీ మంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు . వైద్య సేవలలో నిర్లక్ష్యం చేయకూడదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు. ఈ సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , డిఎమ్‌ఎచ్‌ఓ మల్లికార్జున్, జిజిఎచ్ సూపరింటెండెంట్ రాజలింగం , మెడికల్ కాలేజీ ప్రినిపాల్ నాగరాణి , వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు .



వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు ఆరిపిస్తున్న కొమురవెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కొమురవెల్లిలో వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి

### వైఎస్ఆర్‌కి ఘనంగా నివాళులు

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి గుండెల్లో చెరగని ముద్ర

### కాంగ్రెస్ పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్

జనగామ, సెప్టెంబర్ 02(ప్రభాత ఉదయం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి మండల కేంద్రంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైయస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ... దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ఎప్పటికీ సజీవంగా ఉంటారని అన్నారు డాక్టర్ వైఎస్ఆర్ పరిపాలన ఎంతోమంది రాజకీయ నాయకులకు ఆదర్శనీయం అని అన్నారు. వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోమంది రైతుల, నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని.. వారి లాంటి ప్రజా నాయకులు మళ్ళీ రారు అని వారి సిద్ధాంతాలను బావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో కాగిత శ్రీనాథ్ రెడ్డి, లింగంపల్లి కనకరాజు, జంగాని రవి, సామలపల్లి రమేష్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, గొల్లపల్లి కనకయ్య, బత్తిని నర్సింలు, జనగాం శ్రీకాంత్, చింతల పరశరాములు, ఎరుపుల రాజు, గుండా మహేష్, ఉప్పల వంశీకృష్ణ, గోదల నవీన్, నాయకులు కోల్బాయ్ కనకయ్య, మేడికుంట శ్రీనివాస్, ముత్యం అంజయ్య, దాసరి కిషన్, కొరిమి శ్రీనివాస్, దువ్వల రమేష్, చింతల రమేష్, వైస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్‌ల పంపిణీకి సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం)ఈనెల 6వ తేదీన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ల పంపిణీకి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ (శనివారం) రోజున రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేయుచున్నందున, అన్ని హంగులతో ఏర్పాట్లను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బ్లాక్ లో నీరు, విద్యుత్తు సదుపాయాలతో పాటు పారిశుధ్య పనులు చేపట్టి గృహాలను తోరణాలతో అందంగా అలంకరించాలన్నారు. పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులును చేపట్టాలని, అన్ని గృహాలకు కలరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మంత్రి గారు వచ్చే మార్గంలో రోడ్లకు మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు. 85 కోట్లతో పరమాల శివారులో నిర్మించిన 1275 గృహాలలో 715 గృహాలను పూర్తిచేసి, ఎంపికైన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదగా పట్టాలను అందించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను కూడా ఆహ్వానించాలని సూచించారు. సమావేశానంతరం క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను శాసనసభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. %ఎ%3 బ్లాక్ లో మంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ



కార్యక్రమం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరిసరాల వద్ద జెసిబి లతో శుభ్రం చేయించి అందంగా తీర్చి దిద్దాలన్నారు. సభాస్థలితో పాటు పార్కింగ్, భోజనాల ఏర్పాట్లకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్డిఓ అలివేలు, విద్యుత్ శాఖ ఏస్ఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ తిరుపతిరావు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. దామోదర్ ,డి లక్ష్మన్న, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2(ప్రభాత ఉదయం)గద్వాల పట్టణ కేంద్రంలోని 8వ వార్డ్,నాయబ్రాహ్మణ కాలనీ నందు 8వ వార్డ్ ఎన్ బి సి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజా కార్యక్రమం నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించిన బి ఆర్ ఎస్ యువ నాయకులు గంజిపేట్ రాజు.అనంతరం 8వ వార్డ్ యూత్ సభ్యులు గంజిపేట్ రాజు కి పుష్పగుచ్చం అందజేసి,శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యు గంజిపేట్ రాజు మాట్లాడుతూ... మతాలకతీతంగా పండుగ వాతావరణంలో జరుపుకునే పండుగలలో వినాయక చవితి పండుగని, ఈ పండుగ ఐక్యత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు సుఖశాంతులను అందించాలని విఘ్నేశ్వరుని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అనంతభూరు నాగేంద్రబాబు, రఘు,దర్శిల్,విజయ్,గోవర్ధన్, హరీష్,చాంద్,తిరుమల్,రాజు, వెంకటేష్, మన్యం, మల్లికార్జున్ 8వార్డ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల, బాలికల భద్రతకై షీ టీమ్ బృందం నిరంతర నిఘా

**జిల్లా ఎస్ పి టి. శ్రీనివాస రావు**

**రద్దీ ప్రదేశాల్లో, విద్యాసంస్థల వద్ద ఆకతాయిల పై, ప్రత్యేక దృష్టి సారింపు**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)జిల్లాలో మహిళల,బాలికల రక్షణకై పోలీస్ షీ టీమ్ ప్రత్యేక దృష్టి పెట్టి, ఆకతాయిలకు చెక్ పెడుతుందని, మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా షీ టీమ్ నంబర్ కాల్ చేసి సహాయం పొందాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. గత నెల షీ టీం పని తీరును జిల్లా ఎస్పీ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలను, బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీ టీమ్ ప్రత్యేకంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజ్ విద్యాసంస్థల వద్ద సంచరిస్తూ మహిళలను, బాలికలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ బృందం యువతకులు, విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 10- అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 73- హాట్స్పాట్ ల తనిఖీలు నిర్వహించడం జరిగిందని, అన్నారు. 03- పిటిషన్లు స్వీకరించి, 03 - ఎఫ్.ఐ.ఆర్.ల నమోదు చేసి, 12మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని,12-ఈ- పెట్టి కేసులు నమోదు చేసిందని, 13 కౌన్సిలింగ్ నిర్వహించిందని తెలిపారు. ఆపదగల సమయంలో షీ టీమ్ ను సంప్రదించాలంటే 8712670312 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. షీ టీమ్ అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు నేరాలపై, చట్టాలపై, సైబర్ నేరాలపై మానవ అక్రమ రవాణా పై, సెల్ఫ్ డిఫెన్స్, టీ - సేఫ్, డయల్ 100, సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.



## సీఎంఆర్ వడ్ల కుంభకోణంపై చర్యలు తీసుకోవాలి

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) జిల్లాలో సీఎంఆర్ వడ్ల నాణ్యమైన బియ్యాన్ని పేదలకు అందే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లపై పీడీయాక్ట్ కింద కేసు నమోదు చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కు సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లాలో మిల్లర్లు సీఎంఆర్ వడ్లను అక్రమంగా విక్రయించుకుంటూ నాణ్యమైన బియ్యం పేదలకు అందకుండా ఆయా మిల్లర్లు యదేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారని,పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. కొందరు సివిల్ సప్లై అధికారులు కూడా మిల్లర్లతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతూ అక్రమంగా వడ్లను,బియ్యాన్ని తరలిస్తున్న మిల్లర్లపై వెంటనే చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలన్నారు. పేదలకు అందాల్సిన పిడిఎస్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తూ వడ్లను యదేచ్ఛగా అమ్మడమే కాక బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పకుండా నాణ్యతలేని పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూన్న ఏమాత్రం దీనిపై సివిల్ సప్లై అధికారులు దృష్టి పెట్టడం లేదన్నారు. జిల్లాలో అనేక మంది మిల్లర్లు బ్లాక్ లిస్టులో ఉన్న తరుణంలో అదే మిల్లులకు రాజకీయ అండదండలతో సీఎంఆర్ వడ్లను ఏరకంగా కేటాయిస్తారని,గత సంవత్సరం బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వకపోగా అదే మిల్లులకు మళ్ళీ సీఎంఆర్ వడ్లను కేటాయించడం వెనుక భారీ కుంభకోణం ఉందని అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి పేదలకు అందాల్సిన బియ్యాన్ని అందనీయకుండా మిల్లర్లు వ్యవహరిస్తున్నారని అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మిల్లర్ల యొక్క అవినీతి కుంభకోణంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. అక్రమంగా బియ్యాన్ని దోచుకుంటూ పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్న మిల్లర్లపై పిడి యాక్ట్ నమోదు చేసి ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, గద్వాల మండల నాయకులు శ్రీనివాస్ యాదవ్, రామాంజి, ధరూర్ మండల ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు మునేప్ప, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

**డీకే అరుణకు సవాల్ చేసిన ఎమ్మెల్యే**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్2(ప్రభాత ఉదయం)ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్ష పార్టీల నేతలు మాట్లాడడం పద్ధతి కాదని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మండిపడ్డారు. రెండు రోజుల క్రితం పాలమూరు ఎంపీ డీకే అరుణ గద్వాలలో అభివృద్ధి కుంటుపడిందని, తన హాయంలో చేసిన అభివృద్ధి తప్పా నేటి ప్రజాప్రతినిధులు చేసిన అభివృద్ధి పనులు ఏమిటని విమర్శించడంపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి స్పందించారు. ఈ నేపథ్యంలో మంగళవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో డీకే అరుణ 15 యేండ్లు అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, తాను 7యేండ్ల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై బహిరంగా చర్చకు తాను సిద్దంగా ఉన్నాని బహిరంగా సవాల్ విసిరారు. నియోజక అభివృద్ధికి పాటుపడకుండా తన స్వలాభం కోసం పాకులాడిన ఆమె ఈ రోజు అభివృద్ధి పై మాట్లాడటం సిగ్గుచేట్టన్నారు. ఆమె 15 ఏళ్ళు ప్రజాప్రతినిధిగా ఉన్నారని ఆమె చేసిన అభివృద్ధి ఏమిటో.. నేను ఏడున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రభుత్వ పథకాలు,నివేదికల ఆధారంగా బహిరంగ చర్చకు సిద్ధమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాలమూరు ఎంపీకి సవాల్ విసిరారు. వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు ఇవ్వడానికి సిద్ధమని, ఆమె సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఆమె ఓడిపోయి ఇతర నియోజకవర్గానికి వలస వెళ్లిందని, ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు హుందాగా వ్యవహరించాలన్నారు.

**యూరియా కొరతను అధిగమిస్తున్నాం**

జిల్లాలో ఏరియా కొరత ఉన్న మాట వాస్తవమేనని జూరాల ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 1.50 లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేస్తున్నారని ఈ మేరకు యూరియా వినియోగం ఎక్కువగా ఉందన్నారు. ఉత్తర తెలంగాణతో పోలిస్తే మన దగ్గర యూరియ కొరత ప్రభావం తక్కువగా ఉందన్నారు. గద్వాలలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రజలను తప్పుదారి పట్టించే చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.



గచ్చిబౌలి ట్రిబుల్ ఐటీహెచ్ 28వ వార్షికోత్సవం పురస్కరించుకొని సైబర్ నేరాల నియంత్రణ "వ్యూహ లాబ్స్" ప్రారంభించిన డీజీపీ జితేందర్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శీకా గోయల్.

## దేశంలోనే బెస్ట్ పోలీసింగ్‌గా తెలంగాణ

**డిజిపి జితేందర్**

శేరిలింగంపల్లి సెప్టెంబర్ 2. (ప్రభాత ఉదయం) దేశంలోనే తెలంగాణబెస్ట్ పోలీసింగ్గా నిలిచిందని అది ప్రజల సహకారంతోనే సాధ్యమైందని తెలంగాణ డిజిపి జితేందర్ అన్నారు. సైబర్ నేరాల నివారణకు వ్యూహ ల్యాబ్ తో తెలంగాణ పోలీసు శాఖ మరో అడుగు ముందుకు వేసిందని డీజీపీ అభిప్రాయపడ్డారు. గచ్చిబౌలి ట్రిబుల్ ఐటీ హెచ్ లో ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ స్ట్రాటజీ లాబ్స్ ను తెలంగాణ డీజీపీ జితేందర్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ షికా గోయల్ కలిసి ప్రారంభించారు. అనంతరం ట్రిబుల్ ఐటి గచ్చిబౌలి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మధ్య నూతన టెక్నాలజీ పరిశోధన వినియోగానికి సంబంధించిన ఎంఓయూ ఒప్పందం కుదిరింది. అనంతరం డీజీపీ జితేందర్ మాట్లాడుతూ ట్రిబుల్ ఐటీ 28 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. సైబర్ క్రైమ్ అనేది దేశవ్యాప్తంగా అతిపెద్ద సవాల్గా మారిందన్నారు. రోజువారీగా నమోదయ్యే కేసుల్లో 25 శాతం సైబర్ నేరాలకు సంబంధించినవేనని ఆందోళన కలిగిస్తుందన్నారు. తన 32 సంవత్సరాల సర్వీస్ లో ప్రతి ఫోన్ కాల్ మాట్లాడే వాడనని కానీ సైబర్ మోసాల పెరుగుదలతో ఇప్పుడు మెసేజ్ ద్వారా మాత్రమే స్పందించే అలవాటు చేసుకున్నానని చెప్పారు. సైబర్ క్రైమ్, ట్రాఫిక్, నార్కోటిక్స్ రంగాల్లో టెక్నాలజీని విస్తృతంగా వినియోగం పెరిగినప్పటికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో కూడా ముందుకు వెళ్తున్నామని తెలిపారు, సైబర్ క్రైమ్ నియంత్రణలో ఐ ల్యాబ్ చైర్మన్ శ్రీని రాజు సూచనలు సలహాలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రిబుల్ ఐటి గచ్చిబౌలి తీసుకొచ్చిన సరికొత్త టెక్నాలజీ, ఇన్నోవేటివ్ ఆలోచనలను డీజీపీ అభినందించారు. చిన్న చిన్న ఐడియాలు కూడా పెద్ద కంపెనీలుగా రూపుదిద్దుకుంటున్నాయని, యువతలో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సాహించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. గత ఆరు నెలల్లో తెలంగాణలో సైబర్ క్రైమ్ కేసులు గణనీయంగా తగ్గిందని చెప్పారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో చైతన్య పెరగాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ వలన చాలా మంది ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి షికా గోయల్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజూ అనేక మంది మోసపోతున్నారని, సైబర్ నేరాలు ఆర్థిక నష్టం మాత్రమే కాక మానసిక ఒత్తిడికి కూడా దారితీస్తున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా గత ఏడాది 24 వేల కోట్లు రూపాయలు సైబర్ మోసాలు జరిగాయాని తెలిపారు. ప్రతిరోజు నాలుగు నుండి ఐదు కోట్ల రూపాయలు సైబర్ మోసాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ మోసాలకు అత్యధికంగా విద్యావంతులే మోసపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని షీకా గోయల్ అన్నారు.సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందిస్తే పోగొట్టుకున్న నగదును వెంటనే ఆ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయాడాని అవకాశం ఉంటుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రిబుల్ ఐటి హెచ్ డైరెక్టర్ సందీప్ కుమార్, ప్రొఫెసర్ పి జె నారాయణ, ఐ ల్యాబ్ క్యాపిటల్ చైర్మన్ శ్రీని రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా శాస్త్రవేత్త అవార్డును అందుకోవడం సంతోషంగా ఉంది: డాక్టర్ బి.నిర్మల



డాక్టర్ బి నిర్మల కు ఉత్తమ మహిళా శాస్త్రవేత్త అవార్డు ను అందచేస్తున్న ఏ ఎస్ ఆర్ బి మాజీ చైర్మన్ డాక్టర్ గురుబచన్ సింగ్.

బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం) : దేశంలోనే ప్రముఖ వ్యవసాయ పరిశోధన సంస్థ అయిన నార్మ్ ద్వారా ఉత్తమ మహిళా శాస్త్రవేత్త అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఆ సంస్థలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.నిర్మల అన్నారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) స్వర్ణోత్సవ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సందర్భంగా ఆ సంస్థ లో ప్రిన్సిపల్ సైంటిస్ట్ గా పనిచేస్తున్న రాజేంద్రనగర్ కు చెందిన డాక్టర్ బి.నిర్మల కు ఉత్తమ మహిళా శాస్త్రవేత్త అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.నిర్మల మాట్లాడుతూ, నార్మ్ స్వర్ణోత్సవ వ్యవస్థాపక దినోత్సవంలో అవార్డు తీసుకోవడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో మరింత పట్టుదలతో సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు.



## పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది

**టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బాలానగర్, కూకట్ పల్లి మండలాల్లో సుమారు 163 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. కోటి 63 లక్షల 18 వేల 908లు విలువగల చెక్కులను ఆయన మంగళవారం రోజున ఆయా మండల కార్యాలయాల్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మధుబన్ కాలనీలో ఘనంగా విఘ్నేశ్వరుడి పూజలు

**తాండవ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు**



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మధుబన్ కాలనీలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడికి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం గణనాథుడి వద్ద తాండవ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి , భక్తులు పాల్గొన్నారు.


## అన్నదాతలకు సాగు కోసం నీరందించిన అపరభగీరధుడు వైయస్ఆర్

**టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం**



స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ఆర్ కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, వైయస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ వర్ధంతి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని అన్నారు. 108,104 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశారని కొనియాడారు. రైతులు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ, ఉచిత కరెంట్ అందించి రైతు బాంధవుడు ఆయారని, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో విద్య కుసుమాలు విరబూసేలా చేశారని అన్నారు. వైయస్సార్ చూపిన స్ఫూర్తిదాయక మార్గాలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మా, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, అప్పారావు, రంగస్వామి, వనజ, యమున, వాణి, ప్రణతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైయస్ఆర్ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జలమండలిలో పదవి విరమణ చేసిన అధికారులు, సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు

## జలమండలిలో 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో ఈ-ఎన్ సి , డైరెక్టర్ ఆపరేషన్స్-2 వివెల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-1 ఎం అమరేందర్ రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ లు రాజేందర్, రామకృష్ణ, జిఎమ్ దామోదర్ రెడ్డి సహా.. పలు స్థాయుల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు.బోర్డులో వివిధ స్థాయుల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాలని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాక్షించారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు, జిఎంలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సీబీఐకి వెళ్లడం తెలంగాణను ఎడారిగా మార్చడానికే : బీఆర్ఎస్




దుర్గా నగర్ చౌరస్తా లో ధర్నా చేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు, అరెస్ట్ చేస్తున్న పోలీసులు

నాయకుల అరెస్ట్



బుద్వేల్ సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం): కాళేశ్వరం పై సీబీఐ విచారణ అనేది ఒక పార్టీపైన జరుగుతున్న దాడి కాదని, మొత్తంగా తెలంగాణ ను ఎడారి గా మార్చే విద్రోహ చర్య అని బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, యువ నాయకుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, మహిళా నాయకురాలు లక్ష్మీరాజ్ లు అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనబెట్టి, రైతులకు యూరియా ఇవ్వకుండ మోసం చేస్తు, కేసీఆర్ పై సీబీఐ కేసు అంటు దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ను ప్రజలు నమ్మరన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి.కార్తీకరెడ్డి ఆధ్వర్యంలో మ ంగళవారం దుర్గానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ముఖ్యమంత్రి రేవం తరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాళేశ్వరం పై అనవసర రాద్దాంతం చేయడం మానుకోవాలన్నారు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్లు, 208 కిలోమీటర్ల సొరంగం, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 141 టీఎంసీ ల స్టోరేజ్ అని గుర్తు చేశారు. ఇంత పెద్ద ప్రాజెకులో ఒక్క బ్యారేజీ లోని మూడు పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లా అని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమంలో నాయకులు ఎడ్లకాడి సూర్యం, రాజేశ్ యాదవ్, వీర్లపల్లి నవీన్, రాజు, జగదీశ్, జి.రాజు, సరికొండ దుర్గేశ్, ఈశ్వర్, జే సునీల్, జగన్, చంద్రశేఖర్ రెడ్డి , ఎస్ అశోక్ తో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ఆర్‌కు నివాళులు



బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం) : మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం శివరాం పల్లిలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. నివాళు లర్పించిన వారిలో నాయకులు సోమ శ్రీనివాస్ గు ప్తా, ఎం.ప్రభాకర్ రెడ్డి , వర్రి లలిత్, రత్నం, దుర్గాప్రసాద్, సురేశ్, మోహన్ రావు , బద్దం శ్రీకాం త్ రెడ్డి , సంజీవ్ రెడ్డి , భరత్, విజయ్, పోలప్ప తదితరులున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల ఇష్టానుసారంగా మాట్లాడటం తగదు బీఆర్ఎస్



బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం) : కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం లేని పోని ఆరోపణలు చేస్తుండటాన్ని నిరసిస్తు మంగళవారం బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ నాయకులు పీడీపీ చౌరస్తా లో నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ జల ప్రధానమైన ప్రాజెక్టు కాళేశ్వరం అని గుర్తు చేశారు. గుక్కెడు నీళ్ల కోసం వందలాది బోర్లు వేసినా, నీళ్లు రాక ఎందరో ప్రాణాలు కోల్పోయారని, వారందరికి కాళేశ్వరం ఒక వరం లాంటిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ పోలీసులు నిరసన లో పాల్గొన్న వారిని అరెస్ట్ చేసి స్వం త పూచికత్తుపై విడిచిపెట్టారు. నిరసనలో నాయకులు జహీర్, ముఖ్రామాఖాన్, నవీన్ కుమార్, సురేవ్ ముదిరాజ్, గిరిబాబు, రహమాన్, ఎండీ ఆసీఫ్, బషీర్, రాజు గౌడ్, గఫూర్, గౌస్, రవీం దర్. దేవదాస్, షాబుద్దీన్, సురేశ్, నిష్కల్ రెడ్డి , ప్రతీకరెడ్డి, శివ, శ్రావణ్, చిన్న, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



రాందేవ్ బాబా మందిరం లో పూజలు చేస్తున్న మాజీ కౌన్సిలర్, బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్

## రాందేవ్ బాబా దేవాలయంలో మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ పూజలు



బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ వద్ద గల రాందేవ్ బాబా ఉమ్మడి దేవాలయాల ను మంగళవారం మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ సందర్శించి పూజలు చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ ఎస్ వెంకటేష్ ని వేద పండితుల ఆశీర్వచనాలతో పాటు రాందేవ్ బాబా దేవాలయ కమిటీ సభ్యులు శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ, రాందేవ్ బాబా మొట్టమొదటి దేవాలయం రాజస్థాన్ లోని రుణి చౌదామ్ లో ఉన్నదని, తర్వాత ప్రసిద్ధికెక్కిన దేవాలయం ఆరాంఘర్ లో ఉందన్నారు. ప్రతి శ్రావణ మాసం ద్వాదశి రోజు స్వామీ వారి జన్మదినాన్ని పురస్కరించుకొని లక్షలాదిమంది రాందేవ్ బాబా దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి అఖండ జ్యోతి తో పాదయాత్ర చేసుకుంటూ వస్తారన్నారు. మార్గ మధ్యలో వందలాదిమంది వచ్చే భక్తులకు దారి వెంబడి అన్న ప్రసాదాలతో పాటు వివిధ రకాల వంటలు వివిధ రకాల దాహార్తి తీర్చే పానీయాలు భక్తులకు అందజేస్తారన్నారు. వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని అఖండ జ్యోతి సమర్పించి తీర్థప్రసాదాలు తీసుకొని దశమి వరకు నిత్య అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శ్యామ్ గిల్డా ధరంబై, జగదీష్ అగర్వాల్, కిషోర్ బాయ్, శర్మ జి, ఎడ్ల కాడి సూర్యం , సునీల్ , భాస్కర్ , నరేష్, గోల్కొండ రాజు, లేవీ రాజు, ఉపేందర్, నాని, రాందేవ్ బాబా దేవాలయ వేద పండితులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




వినాయకునికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.. వినాయకుని మండపంలో స్వాగత్ డిలైట్ అపార్ట్ మెంట్ వాసులు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. వాడవాడల ప్రతిష్ఠించిన గణనాధులు మండ పాలలో ప్రతి రోజు సాయంత్రం భజనలు, పూజలు నిర్వహిస్తున్నారు. పీడీపీ సమీపంలోని స్వాగత్ డీలైట్స్ అపార్ట్మెంట్ లో వినాయక నవరాత్రులను పూజ, భజన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అపార్ట్మెంట్ వాసులు సోమవారం రాత్రి వినాయకుని పత్తికుంట లో నిమజ్జనం చేశారు. మైలార్దేవుపల్లి, ప్రగతి కాలనీ పరిసర బస్తీలలో ఏర్పాటు చేసిన వినాయకులను స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పూజలు చేశారు.

## సమాజంలోని నిరుపేదల ఆరోగ్యానికి దాతృత్య సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గోపాల్ నగర్ లో వారి అభిమానులు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం, మెడికల్ క్యాంపు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నటుడు అభిమానుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి పాల్గొని రక్తదాతలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ సంపాదనలో సగ భాగం సమాజాభివృద్ధి సంక్షేమం, దాతృత్య సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసి సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు అనారోగ్యానికి గురైన అనేక మంది నిరుపేదలు రక్తదాతల ద్వారా తిరిగి మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్యవంతులుగా కుటుంబ సభ్యులతో కలిసిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అజయ్, అనిల్, యువ నాయకులు రమణ, వరుణ్, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు


### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్బి ఐదవ ఫేజ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనహృదయ నేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారా%శీ% రాజలింగం, తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్ మండపాక కావ్య, జనసేన కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ:"మన నాయకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని తెలిపారు. ఈ వేడుకలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ నెల 4, 6 తేదీలలో ఔటర్ రింగ్ రోడ్డు రాజేంద్రనగర్ ఎగ్జిట్-17 మూసివేత

### ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ



బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం) : వినాయక నిమజ్జనాలు జరిగే 9వ రోజు, 11వ రోజు ఔటర్ రింగ్ రోడ్డు రాజేంద్రనగర్ ఎగ్జిట్ - 17 ను మూసి వేయడం జరుగుతుందని రాజేం ద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. రాజేంద్రనగర్ పత్తికుంట కొలను లో వినాయక నిమజ్జనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆ మార్గంలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈ నెల 4వ తేదీ, 6వ తేదీలలో రాజేంద్రనగర్ ఎగ్జిట్ - 17ను మూసివేయడం జరుగుతుందన్నారు. హిమాయత్సాగర్ నుంచి రాజేంద్రనగర్ మార్గంలో ఉన్న పత్తికుంట కు వచ్చే వాహనదారులు గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలన్నారు.




విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మినా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు

## మినా ఆసుపత్రిలో నెల రోజుల పాటు ఉచిత వైద్య శిభిరాలు

బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం) : మిలాద్ ఉన్ నబీ ని దృష్టిలో ఉంచుకుని శివరాం పల్లి పిల్లర్ నెంబర్ 254 వద్ద గల మినా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈ నెల 30 వరకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్లు షోహెబా షుకూర్, డాక్టర్ హిదాయతుల్లా ఖాన్ లు తెలిపారు. మంగళవారం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. మహ్మద్ ప్రవక్త బోధించిన దయ, కరుణ ను పేద, మధ్య తరగతి ప్రజలకు పంచాలనే ఉద్దేశ్యంతో నెల రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య సేవలను రాయి తీల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. రోగులను అన్ని విభాగాల డాక్టర్లు ఉచితంగా పరీక్షించి వైద్య సేవలను అందిస్తారన్నారు. వైద్య పరీక్షలలో 15శాతం రాయితీ ఉంటుందన్నారు. ఫార్మసీ పై 10శాతం డిస్కౌంట్ ఉంటుందని, సర్జరీలపై 20 శాతం డిస్కౌంట్, కళ్లద్దాలపై 25శాతం డిస్కౌంట్ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 040-35262700, 7896084445 నెం బర్లలో సంప్రదించాలన్నారు.

## కాలు గాయంతో బాధపడుతున్న యువకుడు మనస్థాపానికి గురై చెరువులో దూకి ఆత్మహత్య




బుద్వేల్, సెప్టెంబరు 2 (ప్రభాత ఉదయం): నెల రోజుల క్రితం రెడీమిక్స్ వాహనం ఢీ కొని కాలు ఫ్యాక్చర్ కావడంతో ఇంట్లోనే ఉండి చికిత్స పొందుతున్న ఓ యువకుడు మనస్థాపానికి గురై ర్యాపిడో ద్వారా బైక్ బుక్ చేసుకుని హిమాయత్ సాగర్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. హృదయవిదారకమైన ఈ సంఘటన మంగళవారం ఉదయం రాజేంద్రనగర్ పీడీపీ చౌరస్తా సమీపం లోని హప్పీహోమ్స్ కాలనీ లో చోటు చేసుకుంది. ఒక్కగానొక్క కుమారుడు ఆత్మహత్య చేసుకోవడం తో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... మహబూబ్ నగర్ కు చెందిన నూరుద్దీన్ కర్నూల్ లో స్కూట్ టీచర్ గా పనిచేస్తుండగా, ఆయన భార్య చేవెళ్ల లో స్కూల్ హెడ్ మాస్టర్ గా పనిచేస్తుంది. వారికి ఇద్దరు సంతానం. పెద్ద కుమారుడు అరీఫుద్దీన్ (22) బీటెక్ పూర్తి చేసి కాల్ సెంటర్ లో ఉద్యోగం చేస్తున్నాడు. నెల రోజుల క్రితం హిమాయత్ సాగర్ వద్ద రెడీమిక్స్ వాహనం ఢీ కొనగా ఎడమ కాలుకు ఫ్యాక్షర్ అయ్యింది. ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంట్లో ఉంటున్నాడు. కాలుకు గాయం అయి తగ్గక పోవడంతో మనస్తాపానికి గురైన ఆరీఫుద్దీన్ మంగళవారం ఉదయం 8:30 గంటల సమయంలో చెల్లెలు బాత్రూమ్ కు వెళ్లడం చూసి తన ఫోన్ ద్వారా హిమాయత్ సాగర్ కు ర్యాపిడో బైక్ ను బుక్ చేసుకున్నాడు. బైక్ రాగానే ఓటీపీ చెప్పి ఫోన్ ఇంట్లోనే పెట్టి బైక్ ఎక్కి హిమాయత్ సాగర్ కు వెళ్లాడు. బైక్ దిగి జలాశయం దగ్గర ఉన్న ఫెన్సింగ్ వద్దకు వెళ్లి వాకర్ ను అక్కడ పెట్టి పైకి ఎక్కి హిమాయత్ సాగర్ జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరీఫుద్దీన్ ఆత్మహత్య చేసుకుంటున్న సమయంలో అటుగా వెళుతున్న పూజారి నితిన్ మహరాజ్ వారించడానికి ప్రయత్నించేలోనే అతను చెరువులో దూకాడు. దీంతో అక్కడున్న వారు 100 కు డయల్ చేశారు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని డీఆర్ఎఫ్ సిబ్బంది కి సమాచారం అందించారు. డీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నప్పటికి చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో వారు ఏమి చేయలేక కట్టపైనే కూర్చుండిపోయారు. ఆ తర్వాత బోటు లో చెరువులోకి దిగి గాలించిన పలితం కనిపించలేదు.

**ఫోన్ లో ర్యాపిడో నెంబర్ ఉండటాన్ని చూసి ఫోన్ చేసి తెలుసుకున్న కుటుంబ సభ్యులు :**

కాలు గాయంతో బాదపడుతున్న ఆరీఫుద్దీన్ ఇంట్లో లేకపోవడం, ఫోన్ ఇంట్లోనే ఉండటంతో చెల్లెలు ఫోన్ చూసి ర్యాపిడో కు బుక్ చేసుకున్నట్లు తెలుసుకుని ర్యాపిడో కు ఫోన్ చేసి తెలుసుకోగా, హిమాయత్ సాగర్ కు బుక్ చేసుకున్నాడని తెలిపారు. కుటుంబ సభ్యులు హిమాయత్ సాగర్ కు వెళ్లే లోపే ఆరీఫుద్దీన్ సాగర్ జలాశయంలో దూకి మరణించినట్లు తెలుసుకున్నారు.

**బోరు న విలపిస్తున్న కుటుంబ సభ్యులు**

ఒక్కానొక్క కుమారుడు చెరువు లో దూకి ఆత్మహత్య చేసుకోవడంతో ఆరీఫుద్దీన్ తండ్రి నూరుద్దీన్ తల్లి బోరున విలపిస్తున్నారు. కాలుకు ఫ్యాక్చర్ అయి ఇంట్లో ఉన్న కుమారుడు ఇలా చేసుకుం టాడని అనుకోలేదన్నారు. దేవుని దగ్గరకు వెళ్లాలంటే ఎం చేయాలని అడుగుతుండేవాడని ఆరీఫుద్దీన్ దగ్గరి బందువులు తెలిపారు.

**హిమాయత్ సాగర్ దగ్గర రక్షణ చర్యలు చేపట్టాలి: సర్ఫరాజ్ సిద్దిఖీ, మజ్లిస్ నాయకుడు :**

హిమాయత్ సాగర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని అహ్మద్ నగర్ మజ్లిస్ నాయకుడు సర్ఫరాజ్ సిద్దిఖీ అన్నారు. హిమాయత్ సాగర్ కట్ట గోడ చిన్నదిగా ఉండటం భాదాకరమన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వస్తే చెరువులో పడ్డ యువకుని ఆచూకి తెలుసుకోవడానికి వీలుంటుం దన్నారు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విజయాలను కలిగించే విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాత ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గ, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జయశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపానికి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుభకార్యంలో మొదటి పూజను అందుకునే అధిదేవుడు, విగ్నేశ్వరుడు అలాంటి విగ్నేశ్వరుణికి ప్రత్యేకమైన ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఇంట్లో, ప్రతి బస్తీలో, కాలనీల్లో గణేషుని ప్రతిమలను నెలకొల్పుకోని పూజలందుకొనే విగ్నేశ్వరుడు మన కష్ట నష్టాలను కడతేర్చి సుఖసంతోషాలలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్, మాదాపూర్ శ్రీనివాస్ యాదవ్, కాలనీ అధ్యక్షులు పతెం మహేందర్, నాయకులు వెంకటకృష్ణ, బాగులు రవి, లాలన్ కార్తీక్, రెహమాన్, బస్తీవాసులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608